JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి I మంగళవారం 16-09-2025
Medchal - Malkajgiri I Tuesday 16-09-2025
jayabherinews
సంపుటి : 02 I సంచిక : 111 I పేజీలు : 8 I వెల : 5
Vol. 02 I Issue 111 I Pages : 8 I ₹: 5

## విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com




## మన మోదీయే బాస్..

- మోదీ గొప్ప ప్రధాన మంత్రి: డొనాల్డ్ ట్రంప్
- మోదీయే బాస్: ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి
- మోదీ అత్యుత్తమం..
- భారత ప్రధానిపై ప్రపంచ నాయకుల ప్రశంసలు..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. సెప్టెంబర్ 17, 2025తో 75వ వసంతంలోకి అడుగుపెట్టనున్నారు. సెప్టెంబర్ 17న మధ్యప్రదేశ్‌లోని ధార్‌లో మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను ప్రారంభించడం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన 75వ పుట్టినరోజును జరుపుకోనున్నారు. గుజరాత్‌లోని మెహ్సానాలో జన్మించిన ప్రధాని మోదీ.. అత్యంత ఎక్కువ కాలం పనిచేసిన కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా.. కనీసం రెండు పూర్తి పదవీకాలాలను పూర్తి చేసిన మొదటి కాంగ్రెసేతర నాయకుడిగా.. సరికొత్త చరిత్రను లిఖించారు. అలాగే.. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన నేతల్లో ఒకరిగా చరిత్రలో నిలిచిపోయారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS) సభ్యుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన మోదీ.. 2001 నుంచి 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా నాలుగు పర్యాయలు పనిచేశారు. ఆ తర్వాత 2014 నుంచి ప్రధానమంత్రిగా ప్రజా సేవకు అంకితమయ్యారు. మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ కొనసాగుతున్నారు. వరుసగా.. గత మూడు

...మిగతాది 2 లో

## నవంబర్ లో లోకల్ బాడీ ఎన్నికలు



✍ జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 15:

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయని అందరూ భావిస్తున్నారు. భారత ఎన్నికల సంఘం బీహార్ రాష్ట్ర ఎన్నికలతో పాటు అక్టోబర్ చివరి వారంలో లేదా నవంబర్ ప్రారంభంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను షెడ్యూల్ చేస్తుందని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. దీంతో నవంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందిగ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మునిసిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించడానికి గతంలో నిర్ణయించిన సెప్టెంబర్ 30 గడువును పొడిగించాలని కోరుతూ ప్రభుత్వం వచ్చే వారం హైకోర్టును ఆశ్రయించడానికి ప్రయత్నాలు చేస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల మీద కూడా క్లారిటీ రావాల్సి ఉంది.ఈ అంశంపై ఇటీవల అసెంబ్లీ ఆమోదించిన

...మిగతాది 2 లో

## సామాజిక న్యాయాన్ని పరిగణిస్తూ సమర్థతకు పెద్దపీట

- ప్రపంచంలోనే తెలుగు వాళ్లు అగ్రస్థానంలో ఉండాలనేదే ఆలోచన : సిఎం చంద్రబాబు



అమరావతి, సెప్టెంబర్ 15 :

సామాజిక న్యాయాన్ని పరిగణిస్తూ సమర్థతకు పెద్దపీట వేస్తున్నామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రపంచంలోనే తెలుగు వాళ్లు అగ్రస్థానంలో ఉండాలనేదే తన ఆలోచన అని అన్నారు. ఈ సందర్భంగా సిఎం మీడియాతో మాట్లాడుతూ.. డబుల్ ఇంజిన్ సర్కార్, డబుల్ డిజిట్ గ్రోత్ అని 15 శాతం వృద్ధిరేటు సాధించగలగాలని తెలియజేశారు. తలసరి ఆదాయం పెంచేలా కృషి చేయాలని,

...మిగతాది 2 లో

### మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష

# వీధి దీపాల నిర్వహణకు టెండర్లు



వీధి దీపాల నిర్వహణ కోసం టెండర్లు పిలవాలని ఆదేశించారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని, రాష్ట్రంలోని అన్ని వీధి దీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేసి, ఏఐ తో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడానికి ప్రణాళికలు చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఎంపీడిఓ స్థాయి అధికారి పర్యవేక్షణ చేసేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

✍ జయభేరి, హైదరాబాద్ :

రాష్ట్ర మంతా ఎల్ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు, వాటి నిర్వహణ బాధ్యతలను సర్పంచులకే అప్పగించాలని చెప్పారు. గ్రామాల్లో అవసరమైనన్ని కొత్త ఎల్ఈడీ లైట్లను అమర్చటంతో పాటు వాటిని సమర్థంగా నిర్వహించే అధికారం గ్రామ పంచాయతీల పరిధిలోనే ఉండాలని స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్, మున్సిపల్, జీహెచ్ఎంసీ విభాగాలకు సంబంధించి ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వీధి దీపాలకు సంబంధించి గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న LED లైట్లు వెలుగుతున్నాయా లేదా, కొత్తగా ఎన్ని అవసరం ఉన్నాయో పక్కాగా అంచనా వేయాలని, ప్రతి పోల్ లెక్కించేలా సర్వే చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాత్రి పూట ఎల్ఈడీ లైట్లు పని చేయటంతో పాటు పగటిపూట దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ ఉండాలని, అన్ని గ్రామాల ఎల్ఈడీ డ్యాష్‌బోర్డు మండల స్థాయిలో ఎంపీడీవో పర్యవేక్షణలో ఉండాలని చెప్పారు. జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌కు ఈ బాధ్యతలు అప్పగించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని

...మిగతాది 2 లో

## రేవంత్ ప్రభుత్వ నిర్వాకంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విషయంలో ప్రభుత్వ అలసత్వాన్ని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రేవంత్ ప్రభుత్వ నిర్వాకంతో 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అంధకారం
- కాంగ్రెస్ నేతల కనుసన్నల్లోనే యూరియా బ్లాక్ మార్కెట్
- రేవంత్ పాలనలో హైదరాబాద్‌లో పెరిగిన క్రైమ్ రేట్
- జూబ్లీహిల్స్ నుంచే కేసీఆర్ జైత్రయాత్ర మొదలవ్వాలి
- జూబ్లీహిల్స్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్




✍ జయభేరి, హైదరాబాద్ :

రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో 13 లక్షల పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడానికి ఒక్క పైసా కూడా లేదని డిప్యూటీ సిఎం చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. విద్యార్థుల ఫీజుల కోసం లేని డబ్బులు, కమీషన్లు, కాంట్రాక్టులకు మాత్రం ఎక్కడి నుంచి వస్తున్నాయో ప్రభుత్వం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్ లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ స్థాయి బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తాము 20 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులను చెల్లించామన్నారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు గత కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన మూడు వేల

...మిగతాది 2 లో

## జీఎస్టీతో లోకల్ మార్కెట్స్ కు బూస్టప్

...మిగతాది 2 లో

## ఫీ రీయింబర్స్ మెంట్ లో 20 శాతం కమీషన్లు

- ఆడబిడ్డల చదువులను కాంగ్రెస్ కమీషన్ల సర్కారు కాలరాస్తోంది : కవిత



✍ జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 15 :

ఆడబిడ్డల చదువులను కాంగ్రెస్ కమీషన్ల సర్కారు కాలరాస్తోందని ఎంఎల్ సి కవిత మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం ఎగవేస్తుందని దుయ్యబట్టారు. సోమవారం ఆమె తన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. 20 శాతం కమీషన్లు ఇస్తేనే రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని ప్రభుత్వంలోని కొందరు డిమాండ్ చేస్తున్నారని... దీంతో కాలేజీల యాజమాన్యాలు ఆవేదన చెందుతున్నాయని ఆరోపణలు చేశారు. కమీషన్ల కోసమే బకాయిలు ఏళ్లకేళ్లుగా పెండింగ్‌లో పెట్టారని, ఇప్పటికే కాలేజీలు నడపలేక యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయాయని వివరించారు. కాలేజీలు మూతపడితే చదువుకు ఆడబిడ్డలు దూరం కానున్నారని ఆవేదని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని గప్పాలు కొట్టి ఆడబిడ్డలను చదువులకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## తెలంగాణ జాగృతి తరపున జూబ్లీహిల్స్ ఉపఎన్నికల బరిలో విష్ణువర్ధన్ రెడ్డి?



✍ జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 15 :

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో ఎంఎల్ఎ కవిత తరపున అభ్యర్థిని బరిలోకి దించే అవకాశం ఉంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి సమావేశమయ్యారు. ఇద్దరు మధ్య దాదాపుగా అరగంటకు పైగా మంతనాలు సాగాయి.

...మిగతాది 2 లో

## అక్రమ నిర్మాణాలను తొలిగించాల్సిన అవసరం ఉంది



✍ జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 15:

చాలా నాలాలు సమస్యాత్మకంగా మారాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్ లో నాలాలు కబ్జా అయ్యాయని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాలను తొలిగించాల్సిన అవసరం ఉందని, అక్రమ నిర్మాణాలు నాలాల నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారాయని ఆవేదనను వ్యక్తం చేశారు. కొన్ని ఇళ్లు తొలగించాలని నిర్ణయించామని అన్నారు. హైడ్రా ఉన్నది ప్రజల కోసమేనని సమస్యలు పరిష్కరిస్తామని కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.

▸▸ మొదటిపేజీ తరువాయి

## వీధి దీపాల నిర్వహణకు టెండర్లు

గ్రామాల పరిధిలో 16.16లక్షల ఎల్ఈడీ లైట్లున్నాయని, వరంగల్, నల్గొండ, జనగాం, నారాయణపేట జిల్లాల్లో ఎల్ఈడీ లైట్ల కాంట్రాక్టు ఏజెన్సీ ఆధ్వర్యంలో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అన్ని గ్రామాల్లో సర్పంచులకే వీటిని అప్పగిస్తే.. లైట్ల నిర్వహణ, విద్యుత్తు దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. రాష్ట్రంలో అన్ని ఎల్ఈడీ లైట్లను హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 5.50 లక్షల ఎల్ఈడీ లైట్లు ఉన్నాయని, అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ సిటీని కూడా కలిపితే మొత్తం 7.50 లక్షల లైట్లు అవసరమవుతాయని మున్సిపల్ శాఖ నివేదించింది. కోర్ అర్బన్ సిటీ పరిధిలో జీహెచ్ఎంసీతో పాటు కొత్తగా చేరిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాలన్నింటిని పరిగణనలోకి తీసుకొని ఎల్ఈడీ లైట్ల అవసరాన్ని అంచనా వేయాలని చెప్పారు. కొత్తగా ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు, నిర్వహణకు టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. ఎల్ఈడీ లైట్ల తయారీలో పేరొందిన కంపెనీలను ఆహ్వానించాలని, ఏడేండ్ల పాటు నిర్వహణ బాధ్యతలు కంపెనీలకు అప్పగించాలని, నిర్వహణ పక్కగా ఉండేందుకు వీలుగా టెండర్ నిబంధనలను రూపొందించాలని చెప్పారు. ఎల్ఈడీ లైట్లతో పాటు కంట్రోల్ బాక్స్‌ల ఏర్పాటు, వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా వ్యవస్థ ఉండాలన్నారు. హైదరాబాద్ ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో వీధి దీపాలకు ప్రతి నెలా రూ. 8 కోట్ల కరెంటు బిల్లు అవుతున్నందున, సోలార్ పవర్ వినియోగించే అంశాన్ని, అందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల బరిలో విష్ణువర్ధన్ రెడ్డి?

ఉపఎన్నికలో విష్ణును పోటీకి దించే యోచనలో కల్వకుంట్ల కవిత ఉన్నట్టు సమాచారం. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దివంగత ఎంఎల్ఎ మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పేరును దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణ భవన్‌లో ఇటీవల జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ కార్యకర్తలతో కెటిఆర్ సమావేశమైన విషయం తెలిసిందే. సునీత పేరును ఫైనల్ చేసినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దింపాలని ఆ పార్టీ అధిష్ఠానం వ్యూత్మకంగా అడుగులు వేయాలని యోచిస్తోన్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. ఇక్కడి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగుంట గోపినాథ్ అకాల మరణంతో ఉప ఎన్నిక జరగబోతున్న విషయం తెలిసిందే.

## రేవంత్ ప్రభుత్వ నిర్వాకంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం

కోట్ల రూపాయలను కూడా చెల్లించామన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం డబ్బులు లేవన్న సాకుతో పెండింగ్ బకాయిలను ఇవ్వడం లేదని విమర్శించారు. డబ్బులన్నీ ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలకే ఖర్చు అవుతున్నాయి, రీ యింబర్స్ మెంట్ కు ఒక్క పైసా కూడా లేదని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పడం సిగ్గుచేటు అన్నారు.. కాలేజీల బంద్‌ను ఆపి వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక రాష్ట్రంలో తీవ్రంగా ఉన్న యూరియా కొరత, సంక్షోభానికి కాంగ్రెస్ పార్టీనే ప్రధాన కారణమన్నారు కేటీఆర్. రైతుల కోసం కేటాయించిన యూరియాను కాంగ్రెస్ నాయకులే బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని ఆరోపించారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే గన్‌మ్యాన్ ఒక లారీ లోడ్ యూరియాను ఎత్తుకుపోవడం రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల దోపిడికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఒక గన్ మ్యాన్ లారీ లోడ్ యూరియా ఎత్తుకుపోతే ఇక కాంగ్రెస్ నాయకులు, మంత్రులు ఎంత దోచుకుంటున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. గత ముఖ్యమంత్రులైన ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్ఆర్, రోశయ్యలు ప్రవేశపెట్టిన కొన్ని పథకాలను కేసీఆర్ కొనసాగించారని కేటీఆర్ గుర్తుచేశారు. అయితే కేసీఆర్ పేరు ఉందన్న ఏకైక కారణంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలను నిలిపివేసిందని ఆరోపించారు. కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫాలు అన్నింటినీ ఆపేశారని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ నాయకులు అందినకాడికి దోచుకుతింటున్నారని మండిపడ్డారు. అప్పులు చేయకుండా ఆదాయం పెంచి పాలన చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పుకున్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చిన 24 నెలల్లో ఒక్క హామీ కూడా అమలు చేయలేకపోయారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి నిర్వాకంతో ఊర్లలో అత్తా, కోడళ్ల మధ్య కొత్త పంచాయతీలు మొదలైనయన్నారు. హైదరాబాద్‌లో పట్టపగలే దోపిడీలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, క్రైమ్ రేట్ విపరీతంగా పెరిగిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలపై ప్రేమ ఉంటే వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలకు మంత్రులు పోవాలి కాని ఉప ఎన్నికల ప్రచారంలో తిరగొద్దన్నారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని తెలంగాణలోని ప్రతీ ఒక్కరు కోరుకుంటున్నారన్న కేటీఆర్, గులాబీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ ఉపఎన్నికతోనే మొదలవ్వాలన్నారు. తెలంగాణ దివాలా తీసింది, ఎయిడ్స్ పేషెంట్, క్యాన్సర్ పేషెంట్ అంటూ రేవంత్ రెడ్డి రాష్ట్రం పరువు తీస్తున్నాడని కేటీఆర్ విమర్శించారు. చివరి శ్వాస వరకు ప్రజా సేవలోనే ఉన్న మాగంటి గోపీనాథ్ సేవలను గుర్తు చేసుకున్న కేటీఆర్, తామంతా కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పీజేఆర్, కేసీఆర్ పోరాట స్ఫూర్తితో బీఆర్ఎస్ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే తమ ఇంటిని కూల్చివేసేందుకు పర్మిషన్ ఇచ్చినట్టే అన్న విషయాన్ని ప్రజలకు తెలియచేయాలని కార్యకర్తలకు సూచించారు. జీవో నెంబర్ 58, 59 కింద లక్ష మందికి కేసీఆర్ పట్టాలిచ్చారని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేల మంది ఇళ్లను కూలగొట్టిందని కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు ఇవ్వకుండా మోసం చేసినందుకు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను గోస పెడుతున్నందుకు, హైదరాబాద్‌ను ఆగం చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ లో ఘన విజయం సాధించి మాగంటి గోపినాథ్ కు నివాళి అర్పించాలని కోరారు.

## నవంబర్ లో లోకల్ బాడీ ఎన్నికలు

బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం కోసం వేచి ఉన్నాయి. కోటా అంశంపై స్పష్టత వచ్చే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం కష్టమే. సెప్టెంబర్ చివరి నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని జూన్‌లో ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అయితే సెప్టెంబర్ నెల దాదాపు సగం వరకు వచ్చింది. దీంతో ప్రభుత్వం అధికారికంగా మరింత సమయం కోరాలని నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో జాప్యం అనివార్యమన్నట్టుగా చెప్పారు. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ కోటాను అమలు చేయడానికి కాంగ్రెస్ దృఢంగా కట్టుబడి ఉందని మరోసారి చెప్పారు. రిజర్వేషన్ల సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వం ఎన్నికలను కొనసాగించదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకత్వం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ప్రాధాన్యత ఇస్తోందని పార్టీ అంతర్గత వర్గాలు చెబుతున్నాయి. అక్టోబర్ ప్రారంభంలో భారత ఎన్నికల సంఘం బీహార్ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్‌తో పాటు ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉందనే అభిప్రాయం ఉంది. అక్టోబర్ 2న దసరా తర్వాత వెంటనే జూబ్లీహిల్స్‌లో తన ప్రచారాన్ని ముమ్మరం చేయాలని పార్టీ ప్రణాళికలు సిద్ధం చేసింది. జూబ్లీహిల్స్‌లో విజయం సాధించడానికి అన్ని వనరులను ఉపయోగించాలని కాంగ్రెస్ అనుకుంటోంది. బీఆర్ఎస్ నుంచి కైవసం చేసుకున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలాగా విజయాన్ని పునరావృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జూబ్లీహిల్స్‌లో విజయం సాధించి బీఆర్ఎస్ నుంచి సీటును కైవసం చేసుకోవడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు బలంగా ఎన్నికలకు వెళ్లొచ్చని హస్తం పార్టీ భావిస్తోంది. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎన్నికల్లో ప్రభావం పడుతుందని ప్లాన్ వేస్తోంది.

## సామాజిక న్యాయాన్ని పరిగణిస్తూ..

ఈ ప్రభుత్వం రాగానే నిర్దిష్టమైన విధానం వికసిత్ భారత్ 2047 తయారు చేసిందని పేర్కొన్నారు. మనం కూడా స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 తయారు చేశామని, ఇంతకు ముందంతా హార్డ్ వర్క్ ఇప్పుడు స్మార్ట్ వర్క్ చేయాలని అధికారులకు సూచించారు. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు పి4 తీసుకొచ్చామని, అభివృద్ధి చేస్తూనే సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. ఎకో సిస్టమ్ తయారు చేయాలని, భారత్ ప్రథమ స్థానంలో నిలవాలని కోరారు. నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా వచ్చాక 11 వ ఆర్థిక వ్యవస్థ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైందని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# జీఎస్టీతో లోకల్ మార్కెట్స్ కు బూస్టప్

**జీఎస్టీ బొనాంజా రానే వచ్చింది. ఇకపై 5 శాతం, 18 శాతం రెండే శ్లాబులు. మిడిల్ క్లాస్ కు రిలీఫ్, ఫెస్టివల్ సీజన్ ధమాకా.. లోకల్ మార్కెట్స్ కు బూస్టప్.. అమెరికన్ టారిఫ్స్ కు చెక్ ఇవే టార్గెట్ గా సరికొత్తగా జీఎస్టీ మన ముందుకు వచ్చేసింది. సెప్టెంబర్ 22 విడుదల. దసరా నవరాత్రి ఉత్సవాలు, అలాగే దీపావళి ఫెస్టివ్ సీజన్ ఉంది.**



ఫెస్టివల్ సీజన్‌కు ముందు జీఎస్టీ ధమాకా. రైట్.. భారత్ లో జీఎస్టీ సంస్కరణలతో ఫెస్టివల్ సీజన్ బూస్టప్ కాబోతోందా? అంటే అవునన్న సమాధానమే వస్తోంది. ఎక్కువగా మిడిల్ క్లాస్ కు రిలీఫ్ ఇచ్చేలా జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు తీసుకుంది. ఇంకొద్ది రోజుల్లో మనదేశంలో బిగ్గెస్ట్ ఫెస్టివల్ సీజన్ మొదలవుతుంది. దసరా నవరాత్రి ఉత్సవాలు, అలాగే దీపావళి పండగలు ఉన్నాయ్. ఈ టైంలో రిటైల్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, బట్టలు, ఆభరణాలు, స్వీట్స్, గృహోపకరణాలు, గిఫ్ట్ ఐటెమ్స్ వంటి రంగాల్లో భారీ కొనుగోళ్లు జరుగుతాయి. మార్కెట్లు కళకళలాడుతుంటాయ్. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ లెక్కల ప్రకారం 2024లో దీపావళి సీజన్‌లో దేశవ్యాప్తంగా సుమారు 3.5 లక్షల కోట్ల రూపాయల వ్యాపారం జరిగింది. నవరాత్రి సీజన్‌లో ముఖ్యంగా గుజరాత్, మహారాష్ట్ర, ఏపీ, తెలంగాణ వంటి రాష్ట్రాల్లోనే దాదాపు 11.5 లక్షల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని అంచనా. 2025లో ఈ నెంబర్ దేశవ్యాప్తంగా మరింత పెరిగే అవకాశం ఉంది. ఎందుకంటే జీఎస్టీ తగ్గించేశారు. ఈ పండుగల టైంలో ఆభరణాలు 30 40% వ్యాపారం, ఎలక్ట్రానిక్స్ 2025%, ఆటోమొబైల్స్ 1520%, దుస్తులు 20%, స్వీట్స్, గిఫ్ట్స్ లాంటివి బాగా అమ్ముడవుతాయి. ఈకామర్స్ ప్లాట్‌ఫాంలు దీపావళి సేల్స్‌లో దాదాపు 50 వేల కోట్ల రూపాయల బిజినెస్ చేస్తాయి. సో ఈసారి జీఎస్టీ ధామాకాతో పండగ బిజినెస్ 4 లక్షల కోట్ల రూపాయలు దాటేస్తుందన్న లెక్కలున్నాయ్. అదే జరిగితే మన ఎకానమీకి కొత్త బూస్టప్ వచ్చే ఛాన్స్ ఉంది. ఇకపై 5%, 18 శాతం స్లాబ్ లే. జీఎస్టీ స్లాబ్‌లు ఇది వరకు 5%, 12%, 18%, 28 శాతంగా ఉండేవి. ఇప్పుడు వాటిని రెండుకు కుదించారు. అంటే 5%, 18% శాతం మాత్రమే ఉంచారు. మిడిల్ క్లాస్ ప్రజలు రోజువారీ వాడే చాలా వస్తువులపై జీరో జీఎస్టీ తీసుకొచ్చారు. 12%, 28% స్లాబ్‌లను తొలగించడం వల్ల చాలా వస్తువులు 5% లేదా 18 శాతం స్లాబ్‌లోకి వచ్చేశాయి. ఒక్కసారి ఆ లిస్ట్ ఏంటో చూద్దాం. స్టేషనరీ వస్తువులు, హెల్త్, లైఫ్ ఇన్సూరెన్సులపై జీరో, కిరాణా సామాన్, బైక్స్, 1200 సీసీ లోపు కార్లపై జీఎస్టీలు తగ్గించారు.

వెన్న, నెయ్యి, డ్రై ఫ్రూట్స్, మిల్క్, సాస్ లు, మాంసం, స్వీట్లు, జామ్, ఫ్రూట్ జెల్లీస్, కొకొనట్ వాటర్, నమ్కీన్, వాటర్ బాటిల్స్, ఐస్ క్రీమ్, బిస్కెట్లు, కార్న్ ఫ్లేక్స్ సెరెల్స్ వంటి వాటిపై ప్రస్తుతం 18 శాతం జీఎస్టీ ఉండగా, ఇకపై 5 శాతం రేట్ వర్తిస్తుంది. టీవీలు, ACలు, డిష్ వాషర్లు, వాషింగ్ మెషిన్లు 28% నుంచి 18 శాతానికి తగ్గాయి. టూత్ పౌడర్, ఫీడింగ్ బాటిల్స్, టేబుల్ వేర్, కిచెన్ వేర్, గొడుగులు, వంట పాత్రలు, సైకిళ్లు, వెదురు ఫర్నీచర్, దువ్వెనలు 12 శాతం నుంచి 5 శాతానికి షాంపూ, టాల్కం పౌడర్, టూత్ పేస్ట్, టూత్ బ్రష్ లు, ఫేస్ పౌడర్, సోప్, హెయిర్ ఆయిల్ 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గుతున్నాయ్. సిమెంట్ పై ట్యాక్స్ 28 శాతం నుంచి 18 శాతానికి కట్ డౌన్ చేశారు. దీంతో నిర్మాణ రంగానికి చాలా బూస్టప్ వస్తుందంటున్నారు. పెట్రోల్, ఎల్పీజీ, సీఎన్జీ వెహికల్స్ పై ట్యాక్స్ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గబోతోంది. 1,200 సీసీ కంటే ఎక్కువుండే పెట్రోల్ కార్లు, 1,500 సీసీ కంటే ఎక్కువుండే డీజిల్ కార్లకు 40 శాతం జీఎస్టీవర్తిస్తుంది. అలాగే ఎలక్ట్రికల్ వెహికల్స్ కు ప్రస్తుతం ఉన్న 5 శాతం రేట్ కంటిన్యూ అవుతుంది. ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ ప్రకటించిన నెక్స్ జనరేషన్ జీఎస్టీ సంస్కరణలకు ఆమోదం తెలిపామన్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. జీఎస్టీ మార్పులతో కేంద్రంపై రూ.48 వేల కోట్ల ఎఫెక్ట్. రోజువారీగా వినియోగించే ఆహార, పానీయాలపై ట్యాక్స్ పూర్తిగా ఉండదని, చపాతీ, పరాటాకు ప్రస్తుతం 5 శాతం ట్యాక్స్ ఉండగా, ఇకపై ట్యాక్స్ ఉండదు. పాన్ మసాలా, సిగరెట్లు, కార్బొనేటెడ్ షుగర్ డ్రింక్స్ పై, హైఎండ్ కార్లపై మాత్రం 40 శాతం స్లాబ్ ఉండాలని డిసైడ్ చేశారు. సో ఇలా జీఎస్టీల్లో మార్పులతో దాదాపు 48 వేల కోట్ల భారం ప్రభుత్వంపై పడుతుందంటున్నారు. అయితే ఎకానమీ స్థిరంగా ఉంచడం, దేశీయంగా వినియోగం పెంచడం, అమెరికన్ టారిఫ్ ఎఫెక్ట్ ను తగ్గించడం వంటి వాటికి ఉపయోగపడుతుందంటున్నారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాలు మెరుగుపడతాయని, చిన్న వ్యాపారులు ఈజీగా బిజినెస్ చేసుకోవచ్చని, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రజలపై భారం తగ్గించేందుకు జీఎస్టీలో సంస్కరణలు చేశామన్నారు ప్రధాని మోడీ. జీఎస్టీ కౌన్సిల్ ప్రారంభించాక పన్ను విధానంలో ఇదే అతిపెద్ద సవరణ. జీఎస్టీ తగ్గింది.. రెండు శ్లాబులకు కుదించారు. కొన్ని ప్రొడక్ట్స్ పై జీఎస్టీ మొత్తానికే ఎత్తేశారు. మరి ఈ మార్పులతో మన పర్స్ లో ఎంత వరకు మిగులుతుంది? ఎలా మిగులుతుందో వన్ బై వన్ చూద్దాం. ఫస్ట్ ఇంటి బడ్జెట్ లెక్కలు వేద్దాం. ముఖ్యంగా నెలవారీ కిరాణా సామాన్ అందరికీ అవసరమే.

రోజువారీ వాడే హెయిర్ ఆయిల్ దగ్గర్నుంచి బిస్కెట్ల దాకా 5 శాతం జీఎస్టీ స్లాబ్ లోకి రావడంతో చాలా వరకు ఖర్చులు తగ్గినట్లే. ఫర్ ఎగ్జాంపుల్ నలుగురు ఉండే కుటుంబానికి నెలకు 5 వేల రూపాయలు అయ్యే కిరాణా బిల్లు ఇప్పుడు కొనే వస్తువుల ఆధారంగా ఇంచుమించు 500 నుంచి 800 రూపాయల వరకు తగ్గుతుంది. ఇందులో స్టేషనరీ ఖర్చులు కూడా వేసుకుంటే వాటిపై జీఎస్టీ జీరో చేశారు. ఫైనల్ గా ఇంకింత బడ్జెట్ తగ్గుతుంది. అవసరం లేని వారు కూడా పండగ సీజన్ లో ఇలాంటి వస్తువులు కొనే అవకాశం ఉంటుంది. సో మార్కెట్ బూస్టప్ అవుతుందన్న మాట. ఇక వ్యవసాయం విషయానికొస్తే ఫర్టిలైజర్ ఇన్ పుట్స్, ట్రాక్టర్స్ వాటి విడిభాగాలపై జీఎస్టీ 5 శాతానికి తగ్గించడంతో ఇవి రైతుల ఖర్చులను చాలా వరకు ఆదా చేస్తాయి. ఉదాహరణకు జీఎస్టీలో మెన్షన్ చేసిన అగ్రికల్చర్ రిలేటెడ్ ప్రొడక్ట్స్‌కు 5 ఎకరాలకు లక్ష రూపాయలు ఖర్చయితే... వేసిన పంట, వాడిన ఫర్టిలైజర్ల మోతాదు ఆధారంగా యావరేజ్ గా ప్రతి లక్ష రూపాయల ఖర్చులో పదివేలు మిగిలే అవకాశం ఉంటుంది. అంటే రైతుకు చాలా రిలీఫే. మరో ఎగ్జాంపుల్ చూద్దాం. ట్రాక్టర్స్ పై జీఎస్టీ 5 శాతానికి తగ్గించారు. యావరేజ్ గా ఓ ట్రాక్టర్ 6 లక్షల రూపాయలు ఉందనుకుంటే దానిపై ప్రస్తుత 5 శాతం జీఎస్టీతో 30 వేలు అవుతుంది. అంటే 6 లక్షల 30 వేలు. అదే అంతకు ముందు అయితే 6 లక్షల 72 వేలు. సో ఇప్పుడు తగ్గిన జీఎస్టీతో యావరేజ్ గా 42 వేల రూపాయలు రైతులకు ఆదా అయినట్లే. రైతుల ఖర్చులు తగ్గి లాభాలు పెరిగితే రూరల్ ఎకానమీ పెరుగుతుందన్న లెక్కల్ని కేంద్ర ప్రభుత్వం వేసుకుంది. చిన్న కార్లు, బైక్‌లు, టీవీలు, ACలు, రియల్ ఎస్టేట్ కు బూస్టప్ గా సిమెంట్ రేట్ తగ్గడం అన్నీ సెప్టెంబర్ 22 నుంచి చౌకగా మారుతాయి. పండుగ సీజన్ లో బడ్జెట్ షాపింగ్ ఇదే సరైన టైం. ఆఫర్లు ఇస్తాయా లేదంటే.. ఎలాగూ కస్టమర్లకు బెనిఫిట్ జరుగుతుంది కదా అని చెప్పి ఇండైరెక్ట్ గా బాదేస్తాయా అన్నది చూడాలి. సో ఈ జీఎస్టీ 2.0 ద్వారా మిడిల్ క్లాస్ పీపుల్ కి కేంద్ర ప్రభుత్వం క్లియర్ కట్ మెసేజ్ ఇచ్చింది. వారి ఇంటి బడ్జెట్ ను ఆదా చేస్తోంది. అదే సమయంలో లగ్జరీ లైఫ్ కోరుకునే వారు, అనారోగ్యం కలిగించే ప్రొడక్ట్స్ వాడుదామంటే మాత్రం భారీగా జేబులో నుంచి ఖర్చు చేయాల్సిందే...

## మన మోదీయే బాస్..

సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ (BJP) విజయాలకు ప్రధాన వ్యక్తిగా, శక్తివంతమైన నేతగా ఉన్నారు. దాదాపు 24 ఏళ్ల పాటు ప్రజా సేవలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ప్రజాదరణ ఇప్పటికీ చెక్కుచెదరలేదు.. ప్రధానమంత్రిగా రెండవసారి నిరంతరాయంగా పనిచేసినప్పటికీ, ఆయన ప్రజాదరణ ఇప్పటికీ ఎక్కువగానే ఉంది. జూలైలో, ప్రపంచ నాయకుల 'డెమోక్రటిక్ లీడర్ అప్రూవల్ రేటింగ్స్' జాబితాలో ఆయన 75 శాతంతో అగ్రస్థానంలో ఉన్నారు. గత 11 సంవత్సరాలుగా, మోదీ జాతీయ - అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజా ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లారు. అంతేకాకుండా.. ప్రపంచంలోని ఎన్నో దేశాలకు సంబంధించిన అత్యున్నత పురస్కారాలను కైవసం చేసుకోవడంతోపాటు.. నేతల ప్రశంసలను అందుకున్నారు. 15వ VTB రష్యా కాలింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరం సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాని మోదీ "ఇండియాఫస్ట్" విధానాన్ని "మేక్ ఇన్ ఇండియా" చొరవను ప్రశంసించారు. "ప్రధానమంత్రి నాయకత్వంలో భారత ప్రభుత్వం భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉంచే విధానం ద్వారా స్థిరమైన పరిస్థితులను సృష్టిస్తోంది. భారతదేశంలో పెట్టుబడి పెట్టడం లాభదాయకమని మేము నమ్ముతున్నాము" అని పుతిన్ అన్నారు. భారతదేశంఅమెరికా సంబంధాలు వెనుకబడినప్పుడు కూడా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన స్నేహితుడు ప్రధాని మోదీని ప్రశంసించడానికి వెనుకాడలేదు. "నేను ఎల్లప్పుడూ నరేంద్ర మోదీతో స్నేహంగా ఉంటాను... ఆయన గొప్ప ప్రధాన మంత్రి.

ఆయన గొప్పవాడు" అని ట్రంప్ అన్నారు. "రాబోయే వారాల్లో నా చాలా మంచి స్నేహితుడు ప్రధాని మోదీతో మాట్లాడటానికి నేను ఎదురు చూస్తున్నాను. మన రెండు గొప్ప దేశాలకు విజయవంతమైన ముగింపునకు రావడంలో ఎటువంటి ఇబ్బంది ఉండదని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను" అని ఆయన సోషల్ మీడియాలో రాశారు.

సిడ్నీలో భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ఇద్దరు నాయకులు ప్రసంగించినప్పుడు.. ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ ప్రధాని మోదీని 'బాస్' అని పిలిచారు. "ఈ వేదికపై నేను చివరిసారిగా ఒకరిని చూసినది బ్రూస్ స్ప్రింగ్‌స్టీన్.. ప్రధాన మంత్రి మోదీకి లభించిన స్వాగతం ఆయనకు లభించలేదు. ప్రధాన మంత్రి మోదీయే బాస్" అల్బనీస్ అన్నారు.

కెనడాలో జరిగిన G7 శిఖరాగ్ర సమావేశంలో ఇటాలియన్ ప్రధాన మంత్రి జార్జియా మెలోని ప్రధాన మంత్రి మోదీతో మాట్లాడుతూ.. "మీరు అత్యుత్తమం. నేను మీలాగే ఉండటానికి ప్రయత్నిస్తున్నాను" అని అన్నారు. తరువాత ఆమె X లో ఒక చిత్రాన్ని పోస్ట్ చేసి, "ఇటలీ - భారతదేశం గొప్ప స్నేహంతో ముడిపడి ఉన్నాయి" అని అన్నారు. ప్రధాన మంత్రి మోదీ ఆ పోస్ట్‌ను తిరిగి షేర్ చేసి.. "ప్రధాని జార్జియా మెలోని, మీతో పూర్తిగా అంగీకరిస్తున్నాను. ఇటలీతో భారతదేశ స్నేహం మరింత బలపడుతుంది, మన ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది!" అని అన్నారు.

భారత పర్యటన సందర్భంగా, వియత్నాం ప్రధాన మంత్రి ఫామ్ మిన్ చిన్ ఇలా అన్నారు: "గత 10 సంవత్సరాలలో, ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో, భారతదేశం ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది, ప్రపంచ స్థాయిలో గణనీయమైన పాత్ర పోషించే అగ్ర శక్తులలో ఒకటిగా నిలిచింది.. తనదైన ముద్ర వేసింది."

ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా మోదీపై ప్రశంసలు కురిపించారు. ద్వైపాక్షికంగా.. క్వాడ్ భద్రతా సమూహం ద్వారా అమెరికాతో బలమైన సంబంధాన్ని ఏర్పరచుకోవడానికి ప్రాధాన్యత ఇచ్చినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ప్రశంసించారు. "ప్రధానమంత్రి ద్వైపాక్షికంగా - క్వాడ్ ద్వారా అమెరికాతో చాలా బలమైన సంబంధాన్ని ఏర్పరచుకుంటున్నారు. ఆయన ప్రధానమంత్రి అయిన రోజు నుండి అదే ఆయన వ్యూహం. దానిని కొనసాగిస్తూ, వ్యూహాత్మక, ఆర్థిక సమస్యలపై దీర్ఘకాలిక పరిష్కారం ఉండేలా చూసుకోవడానికి ఆయన ప్రయత్నిస్తున్నారు" అని బంగా అన్నారు.

సుజుకి మోటార్స్ అధ్యక్షుడు తోషిహిరో సుజుకి మాట్లాడుతూ.. "గత 10 సంవత్సరాలలో, తయారీ పరిశ్రమలకు ప్రధాని మోదీ బలమైన నాయకత్వం.. నిరంతర మద్దతుతో, భారత ఆటోమొబైల్ మార్కెట్ క్రమంగా విస్తరిస్తోంది. ఫలితంగా, భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆటోమొబైల్ మార్కెట్‌గా అవతరించింది" అని అన్నారు.

## సిటీ అస్తవ్యస్తం

■ **ఇంటర్నెట్, కేబుల్, టెలిఫోన్ సేవలు తీవ్ర అంతరాయం**

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 15:**

హైదరాబాద్ నగరంలో నెల రోజులుగా ఇంటర్నెట్, కేబుల్, టెలిఫోన్ సేవలు తీవ్ర అంతరాయాన్ని ఎదుర్కొంటున్నాయి. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్‌స్‌ను అధికారులు కత్తిరించడంతో ఈ సమస్య తలెత్తింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వేలాడే తీగలను తొలగించాలనే ఉద్దేశంతో తీసుకున్న చర్యలు, ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల సచివాలయం వంటి కీలక సంస్థల నుంచి సామాన్య పౌరుల వరకు అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ స్తంభాలపై సుమారు 2 వేల కిలోమీటర్ల పొడవైన ఇంటర్నెట్, కేబుల్ టీవీ, మరియు టెలిఫోన్ కేబుల్స్ ఉన్నాయి. ఈ కేబుల్స్ నగర జీవనానికి అత్యవసరమైనవి. అయితే, వేలాడే తీగలు వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని, ఇటీవల రామాంతాపూర్‌లో జరిగిన ప్రమాదం వంటి సంఘటనలు జరుగుతున్నాయని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీని పరిష్కారంగా, కోర్టు ఆదేశాలతో అధికారులు కేబుల్‌స్‌ను తొలగిస్తున్నారు. కానీ, ఈ చర్యలు సమస్యను పరిష్కరించడానికి బదులు, సచివాలయం వంటి కీలక ప్రాంతాల్లో సేవల నిలిచిపోవడానికి దారితీశాయి. వర్క్ ఫ్రం హోం ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేసే క్రమంలో అధికారులు తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. కేబుల్‌స్‌ను నిర్వహించే ఆపరేటర్లు లేదా ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లపై చర్యలు తీసుకోవడానికి బదులు, అధికారులు కేబుల్‌స్‌ను నేరుగా కత్తిరించడం ద్వారా ప్రజలకు సేవలను ఆపేస్తున్నారు. ఇది ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తోంది. టీవీ ప్రసారాలు నిలిచిపోవడం, ఫోన్ సేవలు అందుబాటులో లేకపోవడం, ఆన్‌లైన్ తరగతులకు అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ చర్యలు చిన్న వ్యాపారాలను మూతపడే పరిస్థితికి తీసుకొస్తున్నాయి. ఇంటర్నెట్, టెలికమ్యూనికేషన్ సేవలు నీటి, విద్యుత్ వంటి ప్రాథమిక అవసరాలుగా మారాయి. చట్టప్రకారం, బిల్లులు చెల్లించే ప్రజలకు ఈ సేవలు అందించడం సర్వీస్ ప్రొవైడర్ల బాధ్యత. అయితే, అధికారుల నిర్ణయాలు ఈ ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో సుప్రీం కోర్టు కూడా ఇంటర్నెట్ సేవలను అంతరాయం కలిగించడం ప్రజల హక్కుల ఉల్లంఘనగా పరిగణించింది. అయినప్పటికీ, హైదరాబాద్‌లో ఈ సమస్యకు పరిష్కారం కనిపించడం లేదు.

# అంగన్వాడి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

- న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి
- తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 15 :**



అంగన్వాడీలు డిమాండ్ చేస్తున్న అనేక సమస్యలు న్యాయపరమైనవే. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. సోమవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్న అంగన్వాడి టీచర్ల సమస్యలకు సంబంధించిన డిమాండ్ల పత్రాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు స్వయంగా అందజేశారు. సిఐటియు నేత ఎన్ రాజు ఎమ్మెల్యే శంకర్ కు అంగన్వాడీల సమస్యలను వివరించారు. ఎమ్మెల్యే శంకర్ వారి సమస్యలను స్వయంగా విన్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ;ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించే విధంగా అదేవిధంగా ను రద్దు చేస్తూ డిమాండ్ చేస్తున్న కారణంగా వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

అదేవిధంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినట్లు 18వేల వేతనం పిఎఫ్ సౌకర్యం రిటైర్మెంట్ జీవో నెంబర్ 8 సవరణ, కాళీ పోస్టుల భర్తీ 24 రోజుల సమ్మె వేతనం తదితర సమస్యల పరిష్కారానికి సంబంధించి రాష్ట్ర అసెంబ్లీలో ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు. అంగన్వాడీలు అంటే తమకు ఎల్లప్పుడూ అభిమానమైనది ఆనాడు అంగన్వాడీల పోరాటంలో తాము హామీ ఇచ్చిన విధంగా అన్ని సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అంగన్వాడీలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్వయంగా తానే సంబంధిత శాఖతో మాట్లాడి వెంటనే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా అంగన్వాడీలకు మేలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుజాత, శోభ, నిర్మల, శారద, లింగమ్మ, సుగుణ, రాజు, శ్రీను నాయక్, ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమ హాస్టల్స్ ను గాలికి వదిలేసిన ప్రభుత్వం

- ఇష్టం వచ్చినట్టు వ్యవవరిస్తున్న హాస్టల్స్ వార్డెన్లు, పట్టించుకోని అధికారులు
- విద్యార్థులకు అందుబాటులో ఉండని హాస్టల్ వార్డెన్లు,నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- తక్షణమే కాస్మొటిక్, మెస్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయాలి
- విద్యా సంవత్సరం ప్రారంభమై నేటికీ 4నెలలు గడుస్తున్న ఒక్క రూపాయ కూడ కాస్మొటిక్,మెస్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయలేదు
- మెను సక్రమంగా పాటించని, విద్యార్థులకు అందుబాటులో ఉండని హాస్టల్ వార్డెన్లు సస్పెండ్ చేయాలి
- ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అద్వానంగా ప్రభుత్వ హాస్టల్ మారుతున్నాయి
- కలుషిత ఆహారం తిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు,ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి
- కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన ప్రభుత్వ హాస్టల్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మసకబారుతున్నాయి
- ప్రభుత్వం మొద్దునిద్రను వీడి మౌలిక వసతులు కల్పించేందుకు తక్షణం చర్యలు చేపటాలి
- బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఎస్సీ,బీసీ,ఎస్టీ సంక్షేమ హాస్టల్స్ ను ప్రభుత్వం గాలికి వదిలేసింది అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ఆరోపించారు. సోమవారం స్థానికంగా అయన మాట్లాడుతూ.. ఇష్టం వచ్చినట్టు వ్యవవరిస్తున్న హాస్టల్స్ వార్డెన్లు, పట్టించుకోని అధికారులు అని ఆయన అన్నారు.విద్యార్థులకు అందుబాటులో ఉండని హాస్టల్ వార్డెన్లు,నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు అని తెలిపారు.తక్షణమే కాస్మొటిక్,మెస్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయాలి అని డిమాండు చేశారువిద్యా సంవత్సరం ప్రారంభమై నేటికీ 4నెలలు గడుస్తున్న ఒక్క రూపాయ కూడ కాస్మొటిక్,మెస్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయలేదు అని ఆయన ఆరోపించారు.మెను సక్రమంగా పాటించని, విద్యార్థులకు అందుబాటులో ఉండని హాస్టల్ వార్డెన్లు సస్పెండ్ చేయాలి అని డిమాండు చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అద్వానంగా ప్రభుత్వ హాస్టల్ మారుతున్నాయి అని తెలిపారు. కలుషిత ఆహారం తిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు, ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి అని ఆయన అన్నారు. మీ పాలన ఎట్లుందో చెప్పడానికి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ హాస్టల్స్ నిదర్శనం అని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన ప్రభుత్వ హాస్టల్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మసకబారుతున్నాయి అని ఆయన అన్నారు. ప్రభుత్వం మొద్దునిద్రను వీడి మౌలిక వసతులు కల్పించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలి అని కోరారు.

# అర్హులకు అందని ఇందిరమ్మ ఇల్లు

- ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి
- కందివనం, మొగిలిగిద్దలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ

**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 15 :**






అర్హులకు అందని ఇందిరమ్మ ఇళ్లు. రంగారెడ్డి జిల్లా ఫరుక్ నగర్ మండలం కందివనం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు రాని అర్హులైన వికలాంగుల గృహాలలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు అందడం లేదని, ప్రజాపాలన అని ప్రజలను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు కూడా ఇండ్లు ఇయ్యలేకపోయారని ఆరోపించారు. అర్హత ఉన్న కూడా ఇల్లు ఇవ్వకుండా రాజకీయ కక్షకు పాల్పడుతున్నారని ఇకనైనా వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇండ్లను ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో నిరుపేదలకు అందడం లేదని, పేదలు కష్టాల్లో మునిగి తేలుతుంటే కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడంలేదని అన్నారు. అనంతరం కందివనం గ్రామానికి చెందిన వడ్డే పాండు, మొగలిగిద్ద గ్రామానికి చెందిన రాగపురం ప్రశాంత్ లకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల గ్రామానికి వెళ్లి స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు. నిరుపేదలకు, వికలాంగులకు తను ఎల్లవేళలా అండగా ఉంటానని నవీన్ రెడ్డి వారికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాల్ గౌడ్, ఆంజనేయులు, వెంకట్ రెడ్డి, కుర్వ పెంటయ్య, గుట్ట రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై పట్టింపేది

- ప్రత్యేకధికారుల పాలనలో పడకేసిన పారిశుధ్యం
- దుర్వాసన, ఈగలు, దోమలతో అవస్థలు పడుతున్న ప్రజలు

**జయభేరి, గార్ల, సెప్టెంబర్ 15:**





గత నేల రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దానికి తోడు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నాయి.గ్రామాల్లో పారిశుధ్య పనులపై పట్టించుకోని సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు.ప్రత్యేక అధికారులు ఎప్పుడు గ్రామాల్లో విధులకు హాజరవుతున్నారో అడిగే దిక్కే లేకుండా పోయింది. పంచాయతీ కార్యదర్శులకు సమస్యలు చెప్పుకున్నా అవి పరిస్కారం కాకపోవడంతో కార్యదర్శులకు చెప్పుకోవడం వలన ప్రయోజనం లేదని ప్రజలు వాపోతున్నారు.

మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల వ్యాప్తంగా 20 గ్రామపంచాయతీలలో మురికి కాలువల వ్యర్థాలను తీసి రోడ్లపై వేయడంతో దుర్వాసన, దోమలు ఈగల ప్రభావం వలన డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్నప్పటికి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు, సిబ్బంది పై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా, మండల ఉన్నతధికారుల పర్యవేక్షణ లేమీతో చుట్టపు చూపుగా పంచాయతీ కార్యాలయాలలో సంబంధిత అధికారులు వీధులు నిర్వర్తిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికైనా గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టి, విధి లైట్లు ఏర్పాటు చేయాలనీ, దోమల మందులు పిచికారీ చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

# దొంగతనం కేసుల్లో ఇద్దరు దొంగలు అరెస్ట్

- 5 ¾ తులాలు బంగారం, 20 తులాల వెండి స్వాధీనం

**జయభేరి, పరవాడ:**



పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో 21062025 రాత్రి రామాలయం వీధి ప్రాంతంలో, 1207 2025 రాత్రి శ్రీరామ్ నగర్ కాలనీ ప్రాంతంలో ఇంట్లో జరిగిన దొంగతనాలు ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి పరవాడ పోలీస్ శాఖ వారు విచారణ ప్రారంభించారు. ఈ రెండు కేసుల్లో మొత్తం 10 ¾ తులాలు బంగారం మరియు 20 తులాలు వెండి నగలు దొంగిలించబడినట్లు బయటపడింది.

దర్యాప్తులో భాగంగా పోలీసులు నిందితులు కోనామ్ రవితేజ, తేలికి గ్రామం, పెద్ద వడుగురు మండలం, అనంతపురం జిల్లా, ప్రస్తుత నివాసం పటాన్ చెరువు, సంగారెడ్డి, తెలంగాణ,జామిశెట్టి కృష్ణ చైతన్య, గంజి పేట, లంకెలపాలెం, పరవాడ ను గుర్తించిసోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో లంకెలపాలెం ఐఓసి బంక్ దగ్గర అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 5 ¾ తులాలు బంగారం, 20 తులాలు వెండి నగలు స్వాధీనం చేసుకున్నారు.

నిందితులను కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ ఇచ్చి సబ్ జైలు కు తరలించారు. ఈ కేసు పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్ ఆధ్వర్యంలో సీఐ మల్లికార్జున రావు సిబ్బందితో కలిసి దర్యాప్తు చేసి ఈ కేసులను చేధించి ముద్దాయిలను అరెస్ట్ చేశారు ఈ కేసును చెందించినందుకు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా , అదనపు ఎస్పీ (క్రైమ్స్) ఎల్. మోహన్ రావు ఈ విజయానికి అభినందనలు తెలిపారు.




## అంగన్వాడీల ముందస్తు అరెస్టులు

**జయభేరి, గార్ల, సెప్టెంబర్ 15:**

అంగన్వాడి కార్యకర్తల డిమాండ్ల సాధన కోసం సోమవారం హనుమకొండ లో మంత్రి కొండా సురేఖ ఇంటి ముందు తలపెట్టిన ధర్నాకు వెళుతున్న అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి గార్ల పోలీసు స్టేషన్ లో నిర్బంధించారు.అంగన్వాడీ కార్యకర్తల అక్రమ అరెస్టులను సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అంగన్వాడీ కార్యకర్తలకు రూ.18 వేల రూపాయల వేతనాలు,పిఎఫ్ సౌకర్యం,రిటైర్మెంట్ బెనిఫిట్స్, 24 రోజుల సమ్మె వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కొరకు, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శాంతియుత ధర్నా కార్యక్రమాన్ని కొనసాగించే ప్రయత్నంలో ముందస్తుగా అక్రమ అరెస్టులు చేయడానికి ప్రజలు, ప్రజాస్వామికవాదులు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన అంగన్వాడీ కార్యకర్తలు టి. పద్మ,బి.నీలాదేవి,వి. సుజాత, బి. కృష్ణకుమారి, వి. రుక్కమ్మ, బి. అరుణ లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## విద్య, వైద్యం పై దృష్టి సారించాలి




**జయభేరి, గార్ల, సెప్టెంబర్ 15:**

విద్య, వైద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం బయ్యారం మండల పరిధిలోని నామాలపాడులో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే పద్ధతిలో బోధించాలని, షెడ్యూల్ ప్రకారం సిలబస్ పూర్తి చేసి,పాఠ్యాంశాలపై విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోని, విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని జనరల్ వార్డులను, పిల్లల వార్డులను తనిఖీ చేసి రోగుల వివరాలను,రోగులకు అందుతున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వైద్యానికి సంబంధించిన అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అందుకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ జగదీశ్వర్, శ్రీనివాస్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వర్గల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**జయభేరి, వర్గల్, సెప్టెంబర్ 15 :**

సోమవారం వర్గల్ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయంలో వైష్ణవ శ్రీకృష్ణ జన్మాష్ట వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో ప్రాతకాలమున విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పారాయణం బాలబోగ నివేదన, సుదర్శన అవనం, మూలవిరాట్ కు శత కలశాలతో పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి తులసి పుష్పార్చన తీర్థ ప్రసాద వితరణ.. సాయంకాలం స్వామివారికి పల్లకి సేవ భాజా భజంత్రీల మధ్య కోలాటాలతో ఊరేగింపు వర్గల్ కూడా వీధుల్లో ఘనంగా జరిగింది. పురోహితులతో డోలారోహణ కార్యక్రమంతో తీర్థ ప్రసాద గోష్టితో కార్యక్రమాల ముగింపు జరిగాయి.

## ఆర్ఆర్ఆర్ కోసం అలైన్ మెంట్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిన మారుస్తోంది

- మాజీ మంత్రి హరీశ్ రావు

**జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 15 :**

ఆర్ఆర్ఆర్ కోసం అలైన్ మెంట్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిన మారుస్తోందని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. రైతులు భూములు కోల్పోకుండా ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. ఈ సందర్భంగా హరీశ్ మీడియాతో మాట్లాడుతూ.. అలైన్ మెంట్ మార్చి పేద రైతుల పొట్ట కొట్టడం దుర్మార్గమని, కాంగ్రెస్ అనాలోచిత చర్యల వల్ల రైతులు భూములు కోల్పోయే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డి సొంత భూములకు మేలు కలిగేలా అలైన్ మెంట్ మార్చడం దుర్మార్గం అని మండిపడ్డారు. అలైన్ మెంట్ మార్పుతో కేంద్రం ఆర్ఆర్ఆర్ ను తిరస్కరించే పరిస్థితి ఏర్పడిందని, సమస్య పరిష్కరించే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని హరీశ్ రావు సవాల్ విసిరారు.



## ఆటో కార్మికుల రాష్ట్ర ధర్నాను జయప్రదం చేయండి

■ సిఐటియు రాష్ట కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి

జయభేరి, పరవాడ:

ఆంధ్రప్రదేశ్ రాష్టంలో మహిళలకు ఉచిత బస్ పథకంతో నష్టపోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాలని ఆటో కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఆటో కార్మికుల రాష్ట్ర ధర్నాను ఈనెల 18వ తేదీన జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గని శెట్టి. సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం పరవాడలో రాష్ట్ర ధర్నా సంబంధించిన గోడ పత్రికను విడుదల చేస్తూ గని శెట్టి మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన ట్యాక్స్, పెనాల్టీలు, ఇన్సూరెన్స్ లు తగ్గించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 30 వేల రూపాయలు చెల్లించాలి. సెప్టెంబర్ 18న విజయవాడలో జరిగే ధర్నాను ఆటో కార్మికులు జయప్రదం చేయాలని గని శెట్టి పిలుపునిచ్చారు. ఆటో కార్మిక యూనియన్ నాయకులు బలిరెడ్డి రమేష్, కే సాయి, పి ముని, వి శ్రీను, వి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



జయభేరి, పరవాడ:

పరవాడ మండలం తానాం గ్రామంలో గౌరవ పెందుర్తి నియోజక వర్గ శాసన సభ్యులు పంచకర్ల రమేష్‌బాబు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈనెల 15 వ తారీఖు నుండి అక్టోబరు 30 వ తారీఖు వరకూ 45 రోజులపాటు పరవాడ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.కీర్తి రామకృష్ణ మరియు వారి సిబ్బంది డా.సురేష్ కుమార్, డా.అనూష పశువైద్య సిబ్బందితో పరవాడ మండలం అన్ని గ్రామాల్లో పశువులకు రాబోయే చలికాలంలో సోకే గాలి కుంటు వ్యాధి రాకుండా టీకాలు వేస్తారని,ఈ కార్యక్రమాన్ని పాడి రైతులందరూ సద్వినియోగించుకోవాలని కోరారు. 4నెలల లేగదూడలు నుండి ఈ టీకాలు వేసుకోవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి టిసి పైల జగన్నాథరావు,తాణం ...

## తానాం గురుకుల పాఠశాలలో డార్మెటరీ హాలును ప్రారంభించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



జయభేరి, పరవాడ:

పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం తానం గ్రామంలో 50 లక్షల రూపాయలతో ఎన్ టి పి సి సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించిన ఎంజేపాపబీసీ బాలికల గురుకుల పాఠశాలలో డార్మెటరీ హాలును స్థానిక సర్పంచ్ కన్నురి దేవి రమణ, ఎన్టిపిసి యాజమాన్యంతో కలిసి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ప్రారభించారు. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధ రావు, పంచకర్ల ప్రసాద్ రావు, ఎన్టిపిసి యాజమాన్యం హెచ్ఆర్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన బీబీ పాత్ర, శివరాం ప్రతాప్ సింగ్, ప్రకాష్, కూటమి నాయుకులు కన్నురి వెంకటరమణ, జనసేన టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బొద్దుపు శ్రీనివాసరావు, వియ్యపు చిన్న, తాణం గ్రామం కార్యవర్గ సభ్యులు వార్డు మెంబర్లు, ఎన్ టిపిసి ఉన్నతాధికారులు, రెసిడెన్షియల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రెసిడెన్షియల్ కాలేజ్ వార్డెన్లు, పరవాడ మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ మండల స్థాయి సమావేశం



జయభేరి, వర్గల్, సెప్టెంబర్ 15 :

వర్గల్ మండలంలో సేవా పక్షం 2025 మండల స్థాయి కార్యశాల కార్యక్రమం రాష్ట్ర పార్టీ, మెదక్ పార్లిమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మరియు జిల్లా అధ్యక్షులు బైరీ శంకర్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే పలు కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, ఉపాధ్యక్షులు దిండి నాగరాజు, కార్యదర్శి కుమ్మరి రమేష్, బూత్ అధ్యక్షులు బబ్బూరి వెంకట్, నూక బద్రి, మణికాంత్, నర్ర రవి, బొప్పిడి సుధాకర్ రెడ్డి, కాయిత రాజు, బాలు గౌడ్, రేణు దాస్, చిలువేరి శ్రీపతి, బర్కం రాజు, శ్రీనివాస్ శక్తి కేంద్ర ఇంచార్జీలు నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, టేకులపల్లి నరేందర్ రెడ్డి, పవన్, నింగ మదు, శ్రీరాం మల్లేష్, ద్యాగ శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది.

# విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కారం

■ శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో

జయభేరి, అబ్దుల్లాపూర్ మెట్టు :




సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ, ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వైస్ ప్రెసిడెంట్ దార్ల. శ్రీనివాసాచారిని విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కారం వరించింది. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం అంగడి కుర్మపల్లి గ్రామంలో జన్మించిన ఆయన రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ కు వచ్చి ఇక్కడే స్థిర పడ్డారు. రెండు దశాబ్దాల కాలంగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ సమాజంలో నెలకొన్న సమస్యలపై పలు వార్తా కథనాలు రాసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. ప్రస్తుతం ఆయన ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వైస్ ప్రెసిడెంట్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంతటితో ఆగకుండా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు.

ఈ క్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్,సంయుక్త ఆధ్వర్యంలో పోలోజు రాజ్ కుమార్ నిర్వహణలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కేంద్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్ లో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం 2025 పురస్కరించుకొని జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వ కళా విరాట్ బ్రహ్మశ్రీ వంగల శాంతి కృష్ణ ఆచార్య, చింతగట్టు దేవస్థాన పీఠాధిపతులు వీరధర్మరాజు స్వామి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమా చార్యులు, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ చేయడం లింగమూర్తి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు కౌలే జగన్నాథం, పొడి శెట్టి విష్ణువర్ధన్ ఆచార్యులు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు నిర్వాహకుల చేతుల మీదుగా దార్ల. శ్రీనివాసాచారి విశ్వకర్మ ఐకాన్ జాతీయ పురస్కారంతో పాటుగా మెమొంటో,ప్రశంసా పత్రం, మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దార్ల శ్రీనివాసచారి మాట్లాడుతూ.. సృష్టికర్త విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ఈ పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.దీంతో తనపై బాధ్యత మరింతగా పెరిగిందన్నారు.సరైన ప్రోత్సాహం కరువై వెలుగులోకి రాకుండా కనుమరుగవుతున్న కళాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. సమాజంలో చోటు చేసుకుంటున్నా అవినీతి అక్రమాలను తన కలం ద్వారా వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతి అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో అయోధ్య రామాలయంలో బాల రామునికి పాదుకలు రూపొందించిన హైదరాబాద్ బోయిన్ పల్లికి చెందిన జాతీయ శిల్పి పిట్టంపల్లి రామలింగ చార్యులు, చిలుమోజు చంద్రకళ, దార్ల ఉమా, దార్ల హర్షవర్ధన్ చారి, దార్ల అక్షిత తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ సంఘం కోశాధికారి 82వ పుట్టినరోజు వేడుకలు

జయభేరి, దేవరకొండ :




దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ కోశాధికారి పంగనూరు లింగయ్య 82వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్ వారిని శాలువతో, ఉపాధ్యక్షురాలు పడమటి శాంతకు మారి, కార్యనిర్వాహక కార్యదర్శురాలు గందం వసంత కిరీటం దరింపచేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ లింగయ్య సహనశీలి,ఆర్థికవేత్త,సేవాసధనము నిర్మాణములో వారి కృషి మరువలేము, వారి ఓపిక, సహనం గుర్తుంచుకోవలసిన విషయాలు అని కొనియాడినారు. అనంతరం లింగయ్య మాట్లాడుతూ అంతా మా మిత్రుల మంచితనము అని అన్నారు. అనంతరం హాజరైన మిత్రులకు స్వీట్, టీలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, మోటమర్రి పురుషోత్తం, అలంపల్లి శ్రీనివాసులు, గుమ్మడవల్లి కోటయ్య, మహమ్మద్ మౌలానా, అప్పం వీరయ్య తదితరులు పాలుగోని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి వారి సేవలను కొనియాడినారు.

## 42 శాతం రిజర్వేషన్ లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలు జరపాలి

జయభేరి, దేవరకొండ :



స్థానిక బస్టాండ్ వద్ద Dr BR అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంస్థల లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని, Dr BR అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు, విద్యా ఉద్యోగ రంగాలలో బిల్లును ఆమోదించి, రాష్ట్ర గవర్నర్ కి పంపగా అట్టి బిల్లుపై రాష్ట్ర గవర్నర్ ఆమోద ముద్ర తెలిపి రాజ్యాంగబద్ధంగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల ఆర్మీ శ్రీను, అప్పం వీరయ్య, గడ్డం బిక్షమయ్య, రెడ్డి కోటేశ్వరరావు, రెడ్డి యాదయ్య, సురకారం దశరథ గౌడ్, K. బాలస్వామి, MD ఖాదర్ బాబా, B శివ గౌడ్, P శ్రీనివాస్ చారి, D దశరథ, P బాలయ్య, బొమ్మిడి వెంకటయ్య (మేదర సంఘం) తదితరులు పాల్గొన్నారు.

## పరవాడ నుండి విజయవాడ కనక దుర్గమ్మ గుడికి కాలినడకన పాదయాత్ర



జయభేరి, పరవాడ:

పరవాడ గ్రామంలో గురుభవాని గండి సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 6 గంటలకు బ్రాహ్మణి ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద పరవాడ నుండి విజయవాడ కనకదుర్గమ్మ గుడికి కాలినడకన గురుభవానీలు రొంగలి రమణ,& పైల అప్పారావు పాదయాత్ర ప్రారంభించారు.

దుర్గమ్మ దర్శనం చేసుకుని మరల తిరిగి మాలతో పరవాడ చేరుకుంటారు.

సోమవారం నుంచి వారం రోజులు పాటు నడిచి విజయవాడ చేరుకొని అమ్మవారి దర్శనం చేసుకొంటారు.



## అనిత ఆప్టీకల్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

■ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి కంటి వైద్య నిపుణులు డాక్టర్ కె గోపికృష్ణ

జయభేరి, పరవాడ :

అనకాపల్లి జిల్లా అందత్వ నివారణ సంస్థ వారి సౌజన్యంతో శంకర్ ఫౌండేషన్ విజన్ సెంటర్, అనిత ఆప్టికల్స్,బీజేపీ నాయకుడు కుంద్రపు సోము నాయుడు ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన బుధవారం శంకర్ ఫౌండేషన్ విజన్ సెంటర్ అనిత ఆప్టికల్స్, పరవాడ కాటా ఎదురుగా సినిమా హాల్ జంక్షన్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనదనీ ఈ అవకాశాన్ని పరిసర గ్రామ ప్రజలంతా ఉపయోగించుకోవలని కంటి వైద్య నిపుణులు డాక్టర్ కె గోపికృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ శిబిరంలో అన్ని కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయబడునని, శుక్లము ఆపరేషన్ కు ఎంపికైన నిరుపేదలకు డాక్టర్ సూచన మేరకు కాటారక్ట్ శాస్త్ర చికిత్స (లెన్స్) ఉచితంగా అమర్చి ఆపరేషన్ చేయబడినని ఈ శిబిరంలో కంటి ఆపరేషన్ కి ఎంపికైన వారిని అదే రోజు ఆపరేషన్ కొరకు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్సులో తీసుకు వెళ్ళబడనని మరియు తిరిగి క్యాంపు వద్దకు చేర్చబడునని తెలియజేశారు. ఈ శిబిరంలో తనిఖీ చేసుకున్న తర్వాత కళ్ళజోడు అవసరమైన వారికి తక్కువ ధరలకి ఇవ్వబడుతుంది అని తెలిపారు.కాబ్బటి ఈ అవకాశాన్ని పరిసర ప్రజలు అందరూ వినియోగించుకోవాలని కోరారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన తుర్కపల్లి విద్యార్థిని



జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 15:

వలిగొండ మండలం పులిగిల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్ 14 కబడ్డీ బాలికల విభాగంలో తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన తలారి హెన్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, ఫిజికల్ డైరెక్టర్ మల్లం చంద్రమౌళి ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని అన్నారు.



# ఏంటి.. కృష్ణ సినిమాని కాపీ కొట్టి మిరాయ్ తీసారా..

తేజ సజ్జా హీరోగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన 'మిరాయ్' సినిమా తెలుగు ఇండస్ట్రీలో సంచలనం రేపుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ పాన్ ఇండియా చిత్రం మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతోంది. ఈ మూవీ మంచి కలెక్షన్స్ దక్కించుకుంటుంది. తొలి రోజు రూ. 27.2 కోట్లు వసూళ్లు రాబట్టగా, రెండో రోజు రూ.28.4 కోట్లు, మూడో రోజు రూ.81.2 కోట్ల వసూళ్లు రాబట్టింది. వారాంతం వరకు 'మిరాయ్' రూ.100 కోట్ల మార్క్ దిశగా దూసుకుపోతోంది. కథ, యాక్షన్ సీక్వెన్స్‌లు, విజువల్ ఎఫెక్ట్స్ గురించి ప్రేక్షకులు విశేషంగా చర్చిస్తున్నారు. అయితే సినిమా విజయం మధ్యలోనే సోషల్ మీడియాలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. నెటిజన్ రవి వల్లభనేని ట్వీట్ చేస్తూ.. 'మిరాయ్' సినిమా 1969లో విడుదలైన సూపర్ స్టార్ కృష్ణ నటించిన 'మహాబలుడు' సినిమా మక్కీకి మక్కీ కాపీలా ఉంది అని కామెంట్ చేశారు. అంతే కాదు, ఆ సినిమా యూట్యూబ్ లింక్ కూడా షేర్ చేశారు. దీంతో ఈ అంశం వైరల్‌గా మారింది. ఈ క్రమంలో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు. కొందరు "మిరాయ్ డైరెక్టర్ త్రివిక్రమ్ శిష్యుడిలా ఉన్నాడు అని అంటుండగా, మరి కొందరు మహాబలుడు, మిరాయ్‌లకు ఎలాంటి పోలిక లేదు. కథ, క్యారెక్టర్స్, సెంటిమెంట్ వేరు. ఇది కేవలం బురద జల్లడమే అని కొట్టిపారేస్తున్నారు. వివాదం ఒక వైపు కొనసాగుతుంటే, మరో వైపు సినీ ప్రముఖులు మాత్రం 'మిరాయ్' ని ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా రామ్ గోపాల్ వర్మ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. "మిరాయ్‌లోని VFX షాట్స్ రూ.400 కోట్ల బడ్జెట్ ఉన్న సినిమాల కంటే కూడా బెటర్‌గా ఉన్నాయి" అని ప్రశంసించారు. మంచు మనోజ్ విలన్‌గా నటించడం తప్పు అనుకున్నానని, కానీ సినిమా చూసిన తర్వాత తనకే తానే చెంపదెబ్బలు కొట్టుకున్నానని సరదాగా ట్వీట్ చేశారు. మొత్తానికి 'మిరాయ్' బాక్సాఫీస్ దగ్గర రికార్డులు సృష్టిస్తూనే, కాపీ వివాదంతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. కానీ పాజిటివ్ టాక్, భారీ కలెక్షన్ల దూకుడు చూస్తుంటే, ఈ మూవీ విజయాన్ని ఏ వివాదం ఆపలేనట్టే కనిపిస్తోంది.

# ఓజస్ గంభీర ప్రపంచంలోకి



అగ్ర హీరో పవన్‌కల్యాణ్ 'ఓజీ'తో ఈ ఏడాది దసరా బరిలోకి దిగబోతున్నారు. ఈ నెల 25న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని రెట్టింపు చేశాయి. ఈ చిత్రంలో పవన్‌కల్యాణ్ పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ ఓజస్ గంభీర అనే పాత్రలో కనిపించనున్నారు. కొద్దిరోజుల క్రితం విడుదల చేసిన 'ట్రాన్స్ ఆఫ్ ఓమి' పాటకు మంచి స్పందన లభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 'గన్స్ అండ్ రోజెస్' పేరుతో మరో పాటను రిలీజ్ చేశారు. తమన్ స్వరపరచిన ఈ పాట యాక్షన్ ప్యాక్డ్ 'ఓజీ' ప్రపంచంలోకి ప్రేక్షకుల్ని తీసుకెళ్లేలా ఉంది. కథానాయకుడు ఓజస్ గంభీర ఎదుర్కొనే భయంకరమైన అండర్‌వరల్డ్ ప్రపంచం, అతని చుట్టూ ఉన్న ప్రమాదకరమైన శక్తులను పరిచయం చేస్తూ సాగింది. ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. తమన్ సంగీతాన్నందించారు.

# రాళ్లలో రంగుల బొమ్మలా..



మిర్చిలాంటి కుర్రాడు సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. దీంతో ఈ మూవీ తర్వాత ఈ చిన్నదానికి వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీని తర్వాత ఈ చిన్నది వరుణ్ తేజ సరసన కంచె మూవీలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. దీంతో ఈ అమ్మడుకు వరసగా ఆఫర్స్ రావడంతో స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకుంటుందని అందరూ ఊహించారు. కానీ ఈ బ్యూటీ లైఫ్ ఒక్కసారిగా టర్న్ అయ్యిందనే చెప్పాలి. కంచె తర్వాత ప్రగ్యాజైస్వాల్‌కు ఓం నమో వెంకటేశాయ, గుంటూరోడు, నక్షత్రం, జయజానకీ నాయక, ఆచారి అమెరికా యాత్ర, సైరా వంటి చాలా సినిమాల్లో నటించింది. కానీ ఈ సినిమాలు ఏవీ ఈ అమ్మడుకు మంచి ఫేమ్ తీసుకరాలేకపోయాయి. కానీ తర్వాత నందమూరి బాలకృష్ణ సరసన అఖండ సినిమాలో నటించి మొదటిసారి బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకున్న ఈ చిన్నది తర్వాత డాకు మహారాజ్ మూవీలో నటించి మరో బ్లాక్ బస్టర్ హిట్ అందకుంది. కానీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా బ్లాక్ కలర్ డ్రెస్‌లో అదరిపోయే స్టిల్‌స్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.

# నాతో పెళ్లి అని రాసేవారు..



సీనియర్ హీరోయిన్ మీనా గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. చైల్డ్ ఆర్టిస్టుగా సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు.. ఆ తర్వాత కథానాయికగా ప్రశంసలు అందుకుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో స్టార్ హీరోస్ అందరి సరసన నటించి మెప్పించింది. తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సొంతం చేసుకుంది. ఒకప్పుడు కథానాయికగా రాణించిన మీనా.. ఇప్పటికీ సినిమాల్లో యాక్టివ్ గా ఉంటుంది. సీనియర్ హీరోలకు జోడిగా నటిస్తుంది. ఇదెలా ఉంటే.. తాజాగా విలక్షణ నటుడు జగపతి బాబు జయమ్ము నిశ్చయమ్మురా కార్యక్రమానికి అతిథిగా హాజరై తన కెరీర్ విషయాలు పంచుకుంది. కృష్ణ, రజినీకాంత్ ఇద్దరికీ తాను కూతురుగా, హీరోయిన్ గా నటించినట్లు చెప్పారు. అలాగే చాలా మంది నిర్మాతలు ప్లాపులో ఉన్నామని.. తక్కువ డబ్బుతో సినిమా చేస్తున్నామని తనను సంప్రదించేవారని తెలిపింది. అందుకు తాను కూడా సరేనని చెప్పానని.. అలాంటి చిత్రాలు సూపర్ హిట్ అయ్యాయని తెలిపింది. మీనా మాట్లాడుతూ.. ""సినిమాలు సూపర్ హిట్ అయిన తర్వాత నన్ను మర్చిపోయేవారు. ఎప్పుడూ ఇలాగే జరిగేది. కెరీర్ లో వరుసగా అవకాశాలు వస్తున్నప్పుడే పెళ్లి చేసుకున్నాను. ఆ తర్వాత పాప పుట్టిన రెండేళ్లకు మలయాళం సినిమా దృశ్యం కోసం నన్ను సంప్రదించారు. పాపను వదిలి వెళ్లలేక ఒప్పుకోలేదు. కానీ కథ రాసేటప్పుడు నన్ను ఊహించుకుని రాశామని అన్నారు. వేరే వారితో సినిమా చేయలేమని అన్నారు. దీంతో ఒప్పుకున్నాను" అని అన్నారు. రెండో వివాహం గురించి మాట్లాడుతూ.. ""నా భర్త చనిపోయిన వారానికే నేను రెండో పెళ్లి చేసుకున్నట్లు రూమర్స్ రాశారు. వాళ్లకు కుటుంబాలు ఉండవా.. ఇలా రాస్తున్నారు అని చాలా బాధపడ్డాను. ఆ తర్వాత ఇండస్ట్రీలో ఎవరు విడాకులు తీసుకున్న నాతో పెళ్లి అని రాసేవారు. అలాంటి వార్తల వల్ల నాకు అసహ్యం వేసేది" అంటూ చెప్పుకొచ్చారు. 2009లో సాఫ్ట్ వేర్ విద్యాసాగర్ ను వివాహం చేసుకున్నారు మీనా. 2022లో ఆయన అనారోగ్యంతో కన్నుమూశారు.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ పూర్తి..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. 'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవన్ కళ్యాణ్‌హరీష్ శంకర్ కలయికలో వస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. తాజాగా చిత్ర బృందం భారీ షెడ్యూల్‌ను విజయవంతంగా ముగించింది. దీంతో పవన్ కళ్యాణ్ తన భాగం చిత్రీకరణను పూర్తి చేశారు. ప్రజా సేవలో పవన్ కళ్యాణ్ తీరిక లేకుండా ఉన్నప్పటికీ, సినిమా పట్ల విశేషమైన అంకితభావం, మక్కువను ప్రదర్శించారు. చిత్రీకరణ సమయంలో పవన్ కళ్యాణ్ చూపించిన నిబద్ధత, తెరపై, తెర వెలుపల కూడా ఆయన అసాధారణ వ్యక్తిగా మన్ననలు ఎందుకు అందుకుంటున్నారో మరోసారి నిరూపించింది. పవన్ కళ్యాణ్ ఎంతో నిబద్ధతతో ఈ సినిమా షూటింగ్‌లో తన భాగాన్ని పూర్తి చేశారు. ఈ కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేయడానికి నటీనటులు, సిబ్బందితో కలిసి దర్శకుడు హరీష్ శంకర్ అహర్నిశలు శ్రమించారు. టాకీ పార్ట్‌లో ఎక్కువ భాగం పూర్తి కావడం, షూటింగ్ సజావుగా సాగడం పట్ల నిర్మాతలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాపై నెలకొన్న ఆకాశాన్ని తాకే అంచనాలను అందుకునేందుకు చిత్ర బృందం అన్ని విధాలుగా కృషి చేస్తోంది.

ఈ సినిమా కోసం అత్యున్నత స్థాయి సాంకేతిక బృందం పనిచేస్తోంది. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్‌లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. అయనంక బోస్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తుండగా, నీతా లుల్లా కాస్ట్యూమ్స్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. కళా దర్శకుడిగా ఆనంద్ సాయి వ్యవహరిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు.. మాస్ ప్రేక్షకులు, యాక్షన్ ప్రియులు మెచ్చేలా ఈ చిత్రాన్ని మలుస్తున్నారు. చిత్రీకరణ తుదిదశకు చేరుకున్న తరుణంలో చిత్ర బృందం త్వరలోనే నిర్మాణాంతర కార్యక్రమాలను మొదలు పెట్టనుంది. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి. తారాగణం: పవన్ కళ్యాణ్, శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. పార్థిబన్, కె.ఎస్. రవికుమార్, ఎల్ బి శ్రీరామ్, రాంకీ, ప్రభాస్ శ్రీను, సత్యం రాజేష్, జయ ప్రకాష్, వర్గీస్, మీర్ సర్వర్, ప్రవీణ్, టెంపర్ వంశీ, నవాబ్ షా, శ్రీరామ్, మాగంటి శ్రీనాథ్, కిల్లి క్రాంతి తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**